నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 9 మార్చి 2025 6 పేజీలు

## బోధన్ లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

### - కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
### - నర్సింగ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను శనివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. కొత్తగా నెలకొల్పిన వాటర్ ప్లాంట్ కు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మించదల్చిన లయన్స్ జనరల్ హాస్పిటల్ కోసం కంటి ఆసుపత్రి పక్కనే అందుబాటులో గల స్థలాన్ని పరిశీలన జరిపారు. అధునాతన సదుపాయాలతో కూడిన మొబైల్ ఐ స్క్రీనింగ్ వ్యాన్ ను సందర్శించి, ఈ సంచార వాహనం ద్వారా గ్రామీణ ప్రజలకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గడిచిన పాతికేళ్ల నుండి ట్రస్టు ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా నామమాత్రపు రుసుముతో ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు పూర్తి స్థాయిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు జరగాలనే ఉద్దేశంతో లయన్స్ ఆసుపత్రికి (మిగతా 2లో)



## సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది

### కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలుతెలియజేసిన జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలియజేశారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. కామారెడ్డి సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు,సిబ్బందిని ఏఎస్పీ చైతన్య రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు..జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు మరియు పోలీస్ కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పనిచేస్తున్న మహిళలను గుర్తించి గౌరవించాలని సూచించారు. వారు చేస్తున్నటువంటి సమాజ సేవ కృషి పట్టుదల పట్ల మహిళలు పోలీస్ స్టేషన్లో పోలీసుల విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళలను ఘనంగా సత్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కాంగ్రెస్ వల్లే నవోదయ వెనక్కి

### - ఎంపీ. ధర్మపురి అరవింద్

**సూర్య మోపాల్ .** 2లో



## తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లో గల ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి, వైద్య శిబిరాలు ప్రారంభించగా, తెలంగాణ సిఖ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీ.జీ.పీ) తేజ్ దీప్ కౌర్ పాల్గొన్నారు. వైద్య శిబిరాలను ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా చేపడుతున్న సహాయ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాములబస్తీలో గల గురుద్వారాలో కలెక్టర్, రిటైర్డ్ డీజీపీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ కు శంకుస్థాపన చేశారు. గురుద్వారాకు ఆనుకుని రేకుల షెడ్లలో నివాసాలు ఉంటున్న సిక్కు కుటుంబాల ఇళ్లను సందర్శించి (మిగతా 2లో)



## బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను

### - మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బీర్కూర్** 2లో



# బోధన్ లయన్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

(మొదటి పేజి తరువాయి)

రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను వర్తింపజేయడం జరిగిందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి పైసా ఖర్చు లేకుండా శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు.నేత్ర చికిత్సలతో పాటు ఇతర వైద్య సేవలను కూడా విస్తరించేలా లయన్స్ జనరల్ ఆసుపత్రి ఏర్పాటుకు ట్రస్టు నిర్వాహకులు ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. లయన్స్ జనరల్ హాస్పిటల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చొరవ చూపుతామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులో తెచ్చేందుకు లయన్స్ ఆసుపత్రి ట్రస్టుకు తోడ్పాటు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.కాగా, ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ నిర్మాణం కోసం బోధన్ పట్టణ శివారులోని అంబం గేట్ వద్ద గల ఎస్.ఎస్.ఎఫ్ స్థలాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు, రవాణా వసతి వంటి వాటికి అనువైన వాతావరణం ఉండడాన్ని గమనించిన కలెక్టర్, సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని స్థానిక అధికారులకు సూచించారు. వీరి వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఈఓ అశోక్, తహశీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు

# ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం పనిచేస్తుంది

**- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**సూర్య నవీపేట్**

కుటుంబంలో మహిళలతోనే పొదుపు సాధ్యమవుతుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రుణ సౌకర్యాలను కల్పించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో యువతతో పాటు పురుషులు మందు, విందులకు అలవాటు కుపడి పని చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారని



అన్నారు. తాను గత ప్రభుత్వంలో మోదీ, కేసీఆర్, కవిత చెప్పినట్లు తియ్యటి మాటలు చెప్పి సమాజాన్ని నాశనం చేయబోనని అన్నారు. గత 60 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కేవలం 60 వేల కోట్లు అప్పు చేసిందని కానీ మోడీ ప్రభుత్వం ఏమి చేయకుండానే రెండు లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. ప్రస్తుత తెలంగాణలో ఇతర రాష్ట్రాల వారే అన్ని రకాల పనులు చేస్తూ సంపదను దోచుకొని వెళ్తున్న తీరును వాట్సాప్ రీల్స్ ద్వారా చూపించి తెలియజేశారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళ ఉద్యోగుల తో పాటు ఐకెపి మహిళా సంఘ సభ్యులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహెర్ బిన్ హందాన్, అంతిరెడ్డి రాజారెడ్డి, రామ్ చందర్, తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**సూర్య ముప్కాల్:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా శనివారం రోజు ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడి టీచర్ల తో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఐకేపీ స్త్రీ మహిళా సమాఖ్య సభ్యులు, సఫాయి కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా ముప్కాల్ లయబ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య, సెక్రటరీ జె. శ్రీనివాస్, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, జీపీ సిబ్బంది తాహిర్, దినేష్,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య బిక్కనూర్**



ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి చెప్పారు. అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం మండల కేంద్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న ఆర్యవైశ్య మహిళలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళ అయినా సునీత విలియమ్స్ రోదసి యాత్రలో ఉందని ఆమె స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మహిళ ఉద్యోగులు ఉన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం గుండరం గ్రామంలో శనివారం కామారెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ గ్రామస్తులకు పథకాలైన కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై బ్యాంకింగ్ సేవలపై. సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరియు ,స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు డి రాజు.జె ఆనంద్ రెడ్డి. గ్రామ ఐకేపీ సిఎ స్వప్న అధ్యక్షులు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య మహిళలకు శనివారం రోజు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి బెల్కొని రవి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు లేనిదే ప్రపంచం లేదు అని, మహిళలపై పురుషుల ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది అని, మహిళలకు చదువుకు దూరంగా మరియు ఇంటికి పరిమితం చేస్తున్నారని, అలా కాకుండా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాకప్ప, యాసిమ్, రాహుల్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కరపత్రం ఆవిష్కరణ

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ధ్వజస్తంభ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఆవిష్కరించారు.ఈ నెల 31 వ, తేదీ నుండి ఏప్రిల్ 03 వ,తేదీన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాపన మహోత్సవానికి శ్రీశ్రీశ్రీ మదవనంద సరస్వతి స్వామి,బాల యోగి రాములు మహారాజ్ విచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపు రంజిత్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య విద్యార్థులు

**సూర్య బిక్కనూర్**



మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు బూర్ల రిషికేష్, కౌశిక్ యాదవ్‌లు టాలెంట్ పరీక్షలు మొదటి రెండు స్థానాలు సంపాదించారు. శనివారం జిల్లా కేంద్రంలో స్థానిక సాందీపని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో ఎనిమిది వందల మంది విద్యార్థులు పాల్గొనగా మొదటి రెండు స్థానాలు శ్రీ చైతన్య విద్యానికేతన్ కు చెందిన విద్యార్థులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, సాందీపని కళాశాల డైరక్టర్ బాలజీరావు, ప్రొఫెసర్ అంజయ్య, ఉపాధ్యాయులు వేద ప్రకాష్ లు విద్యార్థులకు మెమెంటోళ్ళతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## కాంగ్రెస్ వల్లే నవోదయ వెనక్కి

**- ఎంపీ. ధర్మపురి అరవింద్**

**సూర్య మోపాల్**



నిజమాబాద్ జిల్లాలో కావాలనే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నవోదయ విద్యాలయాన్ని అడ్డుకున్నారని, కంగ్రెస్ వల్లే విద్యాలయం వెనక్కి వెళ్లిందని ఎంపీ ధర్మపూరి అరవింద్ ఆరోపించారు. శనివారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్లతో నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం సమ్మతించిందని అన్నారు. అయితే రూరల్ నియోజిక వర్గంలో విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు స్థలం కూడ చూపించారన్నారు. కానీ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివాదల్లో ఉన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూములను చూపించి విద్యాలయాన్ని అడ్డుకున్నారని. జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్వాకం కారణంగా నవోదయ వెనక్కి వెళ్లిందని అన్నారు.

## బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను

**- మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, బీర్కూర్**

బాధితులకు ఎప్పుడూ అండగా ఉంటానని మాజీ శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వారం రోజుల క్రితం పారిశుద్ధ్య కార్మికుల ఇల్లు దగ్ధమవడంతో సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులను ఆదుకోవడానికి మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చారు. బాధితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తానని భరోసా కల్పించారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తనను కలవాలని వారికి మనోధైర్యం కల్పించారు. పేదలకు ఎటువంటి కష్టాలు ఎదురైనా పోచారం శ్రీనివాస్ రెడ్డి ముందు ఉంటాడని దళిత కుల సభ్యులు మరియు గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల, వైస్ చైర్మన్ యామ రాములు, విజయ్ ప్రకాష్, శశికాంత్, మాజీ ఎంపిటిసి సందీప్, అవారి గంగారం, కొరుమేరఘు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

(మొదటి పేజి తరువాయి)

వారి జీవన స్థితిగతులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని రిటైర్డు డీజీపీ కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో సిఖ్ సొసైటీ ప్రతినిధులు దర్శన్ సింగ్, మహేందర్ సింగ్, దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి సూర్య ప్రతినిధి**




రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేసినట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతరాష్ట్ర దొంగల ముఠాకి చెందిన ఇద్దరు వ్యక్తులు వారి వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర కు చెందిన ఇద్దరు వ్యక్తులు షేక్ ఇమ్రాన్ ఇలియాస్ ఇస్మాయిల్ షేక్ వాజిద్ అనే వ్యక్తులు గత మూడు సంవత్సరాల నుండి కామారెడ్డి పట్టణ ప్రాంతంలోని పలు దొంగతనాలలో పాల్గొని పోలీసులకు చిక్కకుండా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వారి కొరకు గత కొన్ని రోజులుగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ పళ్ళు దొంగతనాలలో పాల్గొని దొంగతనం చేసిన సొత్తును దేగ్లోర్ ఏరియా లో అమ్మేవారని తెలిపారు దాదాపుగా 30 ఇళ్లలో తాళాలు పగల బట్టి దొంగతనం చేసినట్టుగా మీరు ఒప్పుకున్నట్లు తెలిపారు శనివారం రోజు ఉదయం కామారెడ్డికి దొంగతనం చేయి నిమిత్తమై వారిని స్థానిక రైల్వే స్టేషన్ పరిషత్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పట్టుకోవడం జరిగిందన్నారు వీరి వద్ద నుంచి దొంగతనం చేసిన సొత్తును రికవరీ చేసి మిగతా వారిపై విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ దొంగలను పట్టుకోవడంలో కామారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఎస్ఐ ఉస్మాన్ ఇతర సిబ్బంది సురేందర్ రవి గణపతి కిషన్ రాజేందర్ శ్రవణ్ లతోపాటు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి రూరల్ సిఐ రామన్ రూరల్ ఎస్సై రాజు ఇతర సిబ్బంది వీరి సమాచారం మేరకే ఆధారాలతో సహా పట్టుకున్నట్లు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్పీలు వీరిని అభినందించారు.

# విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు

**సూర్య మోర్తాడ్**



విద్యుత్ వినియోగించే సమయంలో అక్కడక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. మోర్తాడ్ మండలం ధోన్ పాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉచ్ఛతర ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు, విద్యుత్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్జాపూర్ రమేష్ డిఈటి (నిజామాబాద్ )పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశంలో వినియోగదారులను, రైతులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యుత్ ఉపయోగిం చేటప్పుడు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఏ ఒక్క క్షణం నిర్లక్ష్యం చేసిన అది ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ముఖ్యంగా రైతులు పంట పొలాల్లో వినియోగించే విద్యుత్ ను వాడే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పంట పొలాల్లో విద్యుత్తు వాడే పరిసరాల్లో భూమి తడిగా ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయ భూముల్లోకి వెళ్లేటప్పుడు రైతులు విద్యుత్ వైర్లను గమనిస్తూ ఉండాలని, ఆదమరిచి వ్యవహరిస్తే పెను ప్రమాదాలు జరిగే సందర్భం అధికంగా ఉంటుందన్నారు. ఇక విద్యుత్ వినియోగదారులు అవసరం ఉన్నప్పుడే విద్యుత్తు దీపాలను వాడుకోవాలన్నారు. అనవసరంగా గృహ అవసరాలకు వాడే ఫ్యాన్స్, దీపాలను వాడితే నెలసరి బిల్లులు తడిసి మోపెడవుతాయని తెలిపారు. ధోన్ పాల్ గ్రామానికి వచ్చి విద్యుత్ వినియోగం, విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలపై గ్రామ వినియోగ దారులకు, రైతులకు సూచన లు అం దించినందుకు గ్రామ మాజీ సర్పంచ్ పర్స దేవన్న, గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు, దేవన్న లు విద్యుత్ శాఖ అధికారులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ఏఈ, మల్లికార్జున్ ఎల్ఐ, సురేష్ ఎల్ఏ, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లిటిల్ ప్లవర్ హై స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవం

**సూర్య మెండోరా:**



అంతర్జాతీయ మహిళా దినత్సవాన్ని లిటిల్ ప్లవర్ హైస్కూల్,మెండోరా మండలం వెల్గటూర్ గ్రామంలోని పాఠశాలలో గణముగా నిర్వహించారు. ప్రత్యేకంగా పాఠశాల విద్యార్థుల మాత్రుమూర్తులు చాల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈరోజు హాజరైన మాత్రు మూర్తులకు వారి కుమారుల చేత పాద పూజను నిర్వహించారు, మరియు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ అజ్మత్ పాషా బహుమతులు అందజేశారు. అజ్మత్ పాషా మాట్లాడుతూ స్త్రీ ఈ సృష్టికి మూలం అని కొనియాడారు. స్త్రీల గొప్పతనాన్ని వివరించారు. స్త్రీని ఎల్లవేళలా గౌరవించాలని అన్నారు. స్త్రీ గనుక ఈ లోకంలో లేకపోతే ఒక అమ్మ, కూతురు,సోదరి, ఇల్లాలు , ఒక మంచి స్నేహితురాలు ఇంకా చాల బందుత్వాలను కోల్పోతాము అని అన్నారు. కావున స్త్రీలను గౌరవించడం మన పిల్లలకు నేర్పాలని సూచించారు. ఆడపిల్లల యొక్క చదువు సమాజానికి చాల అవసరమని, ఆడపిల్లలను అన్ని రంగాలలో తీర్చి దిద్దాలని సూచించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్త్రీ యొక్క గొప్పతనాన్ని పాటలు, స్కిట్ల రూపంలో చక్కగా వివరించారు. మరియు పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాళ్ళను ఘనముగా సన్మానించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల మాతృ మూర్తులు మరియు విద్యార్థిని , విద్యార్థు లు పాల్గొన్నారు.

## టీజీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టీజీవో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, సభ్యులు, టీజీవో మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు

## స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటాలి

**సూర్య- బిక్కనూర్**




స్త్రీ శక్తిని ప్రపం చానికి చాటాలని ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు సోలంకి రవళి చెప్పారు. శనివారం మండలంలోని జంగంపల్లి మహాత్మ జ్యోతిబా పులే వసతి గృహంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్న స్త్రీలను ఆదర్శంగా తీసుకోనీ కష్టపడాలని,రేపటి తరం భవిష్యత్ ను తీర్చిదిద్దే శక్తి మాతృమూర్తులకే ఉంటుందనీ, బాలిక విద్య ద్వారా కుటుంబం మరియు దేశం పురోగతి సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విమల, ఉపాధ్యాయురాలు శ్రీలత విద్యార్థులు ఉన్నారు.

## మహిళలపై అణచివేత, ఆదిపత్యం, లింగ వివక్ష కు వ్యతిరేకంగా... రాజ్యాంగ హక్కులకై పోరాడుదాం

**-ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ**

**సూర్య కామారెడ్డి టౌన్**



మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం అని అందుకు ప్రతీ ఒక్కరూ మహిళా హక్కులు, అభివృద్ధి కై కృషి చేయాలని, మహిళలను గౌరవించడం వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు సిద్దం కావాలని పిలుపునిస్తున్నాంలి.1908 లోనే అమెరికా లో మహిళలు తమ శ్రామిక హక్కుల కోసం పోరాడినప్పుడు 1910 లో క్లారా జట్కిన్ అనే జర్మన్ మహిళా నాయకురాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభిం చాలనే ప్రతిపాదన ముందుకు తెచ్చారని 1911లో తొలిసారిగా ఆస్ట్రియా డెన్మార్క్ స్విట్జర్లాండ్, జర్మనీ లాంటి దేశాల్లో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటు న్నారని గుర్తు చేస్తున్నాం.భారత రాజ్యాంగం కూడా మహిళలకు సమాన హక్కులు ఇచ్చిందని దాన్ని అమలు చేయించుకోవాల్సిన భాద్యత నేడు అన్ని వర్గాల మహిళలది, వారికి అండగా ఉండాల్సిన బాధ్యతా పురుషులకి అనికూడా గుర్తు చేస్తున్నాం.బోదించు,సమీకరించు,పోరాడు, అని హక్కుల కోసం బిచ్చమెత్తకుండా పోరాడి మాత్రమే సాధించుకోండని చెప్పిన దళిత మహానీయులు బాబాసాహెబ్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్ లో స్ఫూర్తి తో సామాజిక ఉద్యమ నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు లో భాగమై మహిళలు తమ హక్కుల పోరుకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

## మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా లోని మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపల్ రజిత రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పలు సూచనలు చేశారు . తల్లిదండ్రుల ను గురువులను సమానంగా చూడాలని మహిళలను గౌరవిం చాలని ఆమె విద్యార్థులకు సూచించారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ప్రిన్సిపాల్ రజిత రెడ్డి సూచించారు అనంతరం విద్యా ర్థులు మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థులు వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు మరియు కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పదో తరగతి విద్యార్థులు ఎగ్జామ్స్ వస్తున్నాయి కాబట్టి విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మాస్టర్ మైండ్ ప్రిన్సిపాల్ రజిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యార్డులను పంపిణీ చేసిన పిఆర్టియు సంఘం అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని సదాశివ నగర్ మండలంలోని బొంపల్లి గ్రామంలో భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన సదాశివనగర్ పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ హనుమంతుల బాలకిషన్.కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా యోగ సభ్యులకు ఘనంగా సన్మానించిన గురువులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంత్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకుని పతం జలి యోగ ఎస్ ఎస్ వై యోగ సెంటర్ లో యోగ మహిళా సభ్యులను శనివా రం యోగా గురువులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగాచార్యులు పెట్టి గాడి అంజయ్య మాట్లాడుతూ కలుషిత వాతావరణ కాలంలో మహిళలు ఉదయం 5 గంటలకు యోగ కేంద్రానికి వచ్చి యోగా సాధన చేయడం యోగ పట్ల ఆసక్తి కలిగిన మహిళలు గురు స్థానానికి ఎదగడం అభినందనీయ విషయమని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా యోగధ్యానం,సాధన చేస్తూ అసిస్టెంట్ యోగా టీచర్స్ గా ఉత్తీర్ణులు కావడం శుభ పరిణామం అన్నారు. యోగ సాధనలో ముందు వరసలో ఉంటున్నారని మహిళలులేనిదే సృష్టి లేదన్నా రు.మానవ మనుగడ వారి సహాయ సహకారాల తోనే కుటుంబము సుఖ సంతోషాలతో ఉంటుందని మహిళల సేవలు వారి గొప్ప తనాన్ని కొనియా డుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఎస్ ఎస్ వై యోగా సెంటర్ ఆచార్యులు పెట్టిగాడి అంజయ్య, సిద్ధ గౌడ్ యజ్ఞ గురు ఆచా ర్యులు భాస రఘుకుమార్, అధ్యక్షులు ఈశ్వర్, యోగ సభ్యులు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాతమారని రైతన్నలు పంటలు ఎండిపోతున్న పట్టించుకోని ప్రభుత్వాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న బ్రతుకులు మారడం లేదు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో చుక్క నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు లబోధిభో మంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన పంట చేను వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది భూగర్భ జలాల అడుగంటి బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు. పెట్టుబడి ఖర్చు కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి నీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పడ్డారు ఎలాగైనా తమను కాపాడాలని కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు. గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కండ్ల ముందే ఎండుతున్న పంట కన్నీళ్లు పెడుతున్న రైతన్న కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో మూడున్నర ఎకరాలు వరి నాట్లు వేయగా ఉన్న బోరు లో నీరు రాకపోవడంతో పంట ఎండిపోవడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన పంట చేను చూడాలని రైతు మొగ్గం రమేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో ఆయన పంట చేను వెళ్లి పరిశీలించగా ఎండిన పొలం దర్శనమిస్తుంది భూగర్భ జలాల అడుగంటి బోరులో నీళ్లు రాకపోవడం పంట కాపాడుకోవడానికి మరో బోరు తవ్వించిన నీరు పడకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతు లబోదిబోమంటున్నాడు పెట్టుబడి ఖర్చు కౌలు పైసలు తడిసి మోపెడై అప్పుల పాలు అవుతున్నానని రైతు ఆందోళన వ్యక్తం చేశారు మూడున్నర ఎకరాలకు 80,000 కౌలు ఇచ్చి రైతు రమేష్ వ్యవసాయం చేస్తున్నారు గ్రామానికి దగ్గరలో ఉండడంతో ఇతర పంటలు పెడితే కోతుల బెడద ఉందని వరి నాటు వేశాడు వేసిన నెల రోజులకే ఉన్న బోర్ నుంచి మీరు రావడం లేదని మళ్లీ కొత్త బోర్ వేసిన నీళ్లు పడకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతు అయోమయంలో పడ్డారు ఎలాగైనా తమను కాపాడాలని కెసిఆర్ పాలనలో ఏనాడు కరువులు చూడలేదని రైతు రమేష్ కన్నీరు మున్నీరు విలపించారు గతంలో ఇలాంటి కరువు చంద్రబాబు హయాంలో వచ్చిందని మళ్లీ ఆయన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి కావడంతోనే మళ్లీ కరువు చూస్తున్నామన్నా రూఎలాగైనా తమను ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే తమకు బతకడమే కష్టం అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చే కాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు అవుతుందని కన్నీళ్లు పెడుతూ చెప్పారు రైతు రమేష్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గ్రామ మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు కుమ్మరి సురేష్ ఓదార్చి చారు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు వచ్చేకాలం రైతులదేనని కొన్ని ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని మాజీ జెడ్పిటిసి రైతుకు ధైర్యం చెప్పారు.

.

## మీటర్ రీడింగ్ తగ్గిస్తామని మోసాలు

**- ట్రాన్సకో విజిలెన్స్ ఇన్స్పెక్టర్**

**సూర్య మోపాల్**

ఇండ్లలో విద్యుత్ మీటర్లు తిరుగకుండా చేసి కరెంట్ బిల్లు తగ్గిస్తామని చెబుతూ ఇండ్లలోకి వస్తున్నారని వారిని నమ్మవద్దని ట్రాన్స్ కో విజిలెన్స్ విభాగం ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి పెర్కన్నారు. ఈ మేరకు అయన శనివారం ప్రకటన విడుదల చేశారు. ఇండ్లలో మీటర్లలో రీడింగ్ తగ్గిస్తామని చెప్పి పలువురు మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ కో విజిలెన్స్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. మోసాలకు పాల్పడేవారు కొన్ని వైర్లను కట్ చేస్తారని అది చట్ట విరుద్ధమని అన్నారు. ఈ వ్యక్తులు కరెంట్ బిల్లు తగ్గిస్తామని చెప్పి డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఇలాంటి వ్యక్తులు ఇండ్లకు వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూసించారు. నిజామాబాద్ తో సహా, రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా మోసాలకు పాల్పడిన, ఇలాంటి వారికి సహకరించిన కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## వెంకటాపూర్ ఆరోగ్య కార్యకర్త ,అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించిన మాజీ సర్పంచ్ గౌలపల్లి మల్లేష్

**సూర్య ఎల్లారెడ్డి 04**




ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ ఏఎన్ఎం ఇంద్ర , అంగన్వాడీ టీచర్ మంజుల, మహిళా సంఘం గ్రామ అధ్యక్షు రాలు ,జనపల్ల అన్నవ్వ లను. మాజీ సర్పంచ్ గౌలపల్లి మల్లేష్, శాలువాతో ఘనంగా సన్మానించారు ,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గౌలపల్లి మల్లేష్ మాట్లాడుతూ ఆడ బిడ్డల చదువు పై అవగాహన కల్పించడం శ్రద్ధ తీసుకోవడం, లింగ సమానత్వం లో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, కుల, ఆసమానత ల పై అవగాహన కల్పించడం మహిళా సాధికారికత నుప్రోత్రహించడం, వారి హక్కులను పరిరక్షించడం ఈ మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ పంచాయతి సెక్రటరీ ప్రసాద్ నాయకులు సురేందర్ సంగోజిపేట్ శ్రీనివాస్, రాములు అయ్యల, సాయిలు ,ఏఈఓ రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 26 కల్యాణ లక్ష్మి, 11 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. శనివారం మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా రెండో విడతలో ఎన్ఆర్ఈజీఎస్ కింద 70 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో మండలంలో మొత్తం 1 కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు ఇటీవలే జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీకి 70-80% ఓట్లు పడ్డాయని ఎల్లారెడ్డి ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడి మృతి

**సూర్య నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన యువకుడు మొహమ్మద్ ఉస్మాన్ ( 28 ) మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మొహమ్మద్ ఉస్మాన్ శుక్రవారం ఉదయం చేపలు పట్టడానికి చీనూర్ గ్రామ శివారులోని మంజీరా నదికి వెళ్ళాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం గాలించగా శనివారం మంజీరా నదిలో ఆయన మృతదేహం లభ్యమైందన్నారు. ఉస్మాన్ కు సోమ్మ రోగం ఉండడంతో ఆయన చేపలు పట్టుతుండగా సోమ్మ రోగం వల్ల నీటిలో పడి నీట మునిగి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య హమీద బేగం ఇద్దరు పిల్లలు ఉన్నట్టు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ,మేమున్నామనే భరోసా

**సూర్య బిచ్కుంద**



భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీ ఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యా క్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు, మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. శనివారం రోజున బిచ్కుంద మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ మీదుగా కవాత్తును నిర్వహించడం జరిగింది. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసు లకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నరహిస్తున్నారు. ప్రజల కు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పిం చడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సీఐ జగదం నరేష్, డిప్యూటీ కమాండెంట్ టీపీ భాగిల్, ఇన్స్పెక్టర్ మల్లేశ్వర్రావ్, 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## బిచ్కుంద మండల మున్నూరు కాపు యూత్ అధ్యక్షులుగా విష్ణు

**సూర్య బిచ్కుంద**



బిచ్కుంద మండలం మున్నూరు కాపు మండల యూత్ అధ్యక్షులుగా శెట్పల్లి విష్ణు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మున్నూరు కాపు మండల మహిళా అధ్యక్షురాలుగ తోట అనసూయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మున్నూరు కాపు మండల రైతు అధ్యక్షులుగా ధర్పల్ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ఎన్నిక శనివారం బిచ్కుంద మున్నూరు కాపు సంఘంలో మున్నూరు కాపు కుల పెద్దలు మరియు ప్రతి గ్రామ మున్నూరు కాపు అధ్యక్షులు, బిచ్కుంద మండలం మున్నూరు కాపు అధ్యక్షులు ధర్పల్లి సంతోష్, టౌన్ అధ్యక్షులు సాయిని అశోక్, మున్నూరు కాపు అధ్యక్షులు నాల్చారు రాజు, నాగనాథ్, సోపన్ సార్, గడ్డం అరవింద్, దర్పల్ గంగాధర్, పోతుల్ లింగురం, లక్ష్మీనారాయణ, హాజి లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో మహిళా పోలీసుల పాత్ర కీలకం

**సూర్య బిక్కనూర్**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని మహిళ పోలీసులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని మహిళా పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళ కానిస్టేబుల్ లు రజిత, లక్ష్మి, రేణుక, ప్రియాంక, నిరోషా లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా ప్రభావతి

**సూర్య, లింగంపేట్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి టీచరు సబ్బిడి ప్రభావతికి జిల్లా డీ డబ్ల్యూ అధికారి ప్రమీల ఉత్తమ అవార్డును అందజేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎల్లారెడ్డి ప్రాజెక్టు ఉత్తమ అంగన్వాడి టీచర్ గా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన ప్రభావతిని ఎంపిక చేసి ఉత్తమ పురస్కారం అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సిడిపిఓ స్వరూప రాణి,లింగంపేట్ సూపర్వైజర్ లతా తదితరులు ఉన్నారు.

## నూతన మండల కమిటీని ఎన్నుకున్న గంగపుత్ర సంఘం

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల మండలంలోని పలు గ్రామాల గంగపుత్ర సంఘ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పల్లికొండ నర్సయ్య ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏర్పాటు చేసుకొని మండల అధ్యక్షులుగా శివరాత్రి ఉషన్న, ఉపాధ్యక్షులుగా ఎల్లా అశోక్ కార్యదర్శులుగా నవీన్, తోపారం రామచందర్, డైరెక్టర్లుగా అల్గోట్ గణేష్,అశోక్,శ్రీనివాస్, టి శంకర్, ఏర్గట్ల నరసయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ బాలయ్య, తోకల సాయిలు, ముఖ్య సలహాదారు సురకర్తల పెద్దన్న, మండల మాజీ అధ్యక్షులు ఆల్గోట్ రామచందర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర లక్షల నిషేధిత డ్రగ్స్ పట్టివేత

- ముగ్గురి అరెస్ట్ రిమాండ్
- 3 సెల్ ఫోన్లు ఒక బైక్ స్వాదినం
- ఎక్సైజ్ ఇంచార్జ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ పోలీసులు కల్లులో కలిపే మత్తు పదార్థం 250 గ్రాములఆల్ఫాజోమ్ శనివారంస్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై ఇన్ చార్జ్ సర్కిల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కల్లు లో కలిపే మత్తు పదార్థం అక్రమంగా తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాలా పని వారిని వెంబడించి పట్టుకున్నారు. 250 గ్రాముల మత్తు పదార్థం విలువ మార్కెట్లో సుమారు రెండున్నర లక్షల వరకు ఉంటుందన్నారు. కామారెడ్డికి చెందిన మధుసూదనాచారి తాండూర్ మండలం అక్కన్నపల్లి గ్రామానికి చెందిన భూమా విటల్ గౌడ్, గుండారం వెంకన్న గౌడ్ అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. శాసనల్ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గౌడ్ వద్ద కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అయితే సురేష్ గౌడ్ పరారీలో ఉన్నట్టు ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు. వీరి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు ఒక బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిని ఈరోజు ఉదయం అరెస్టు చేసి సాయంత్రం కామారెడ్డి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తెలియజేశారు. మరొకరు పరారీలో ఉన్నారని సాధ్యమైనంత తొందరలో పట్టుకోవడం జరుగుతుందన్నారు.

# కత్తి పోట్ల కలకలం

**సూర్య మాక్లూర్**





కత్తి పొట్ల ఘటన కలకలం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని అమ్రాద్ తండాలో జ్యోతిరామ్ అనే వ్యక్తి రేషన్ చౌక ధరల దుకాణాన్ని నిర్వహి స్తున్నారు.అయితే అదే గ్రామానికి చెందిన విక్రమ్, పీర్సింగ్ అనే ఇద్దరు అన్నదమ్ములు తమకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం లేదంటూ రేషన్ డీలర్‌తో గొడవ పడ్డారు. దీంతో అక్కడే ఉన్న జ్యోతిరామ్ సోదరులు శ్రీని వాస్,రాజు అడ్డుకోగా ముగ్గురిపై విక్రమ్ కత్తితో దాడి చేశాడు.ఈ ఘట నలో ముగ్గురు గాయపడగా,క్షతగాత్రులను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
# బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను గుర్తించి వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ MLA అరుణా తార మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, వంట గది నుండి అంతరిక్షం వరకు ప్రతి పనిని మహిళలు సమర్థవంతంగా నిర్వహించగలరని అన్నారు. గత 11 ఏళ్లుగా నరేంద్ర మోది పాలనలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్ కల్పించి పార్లమెంట్ లో చట్టం చేసిన ఘనత నరేంద్ర మోది గారిధి అని కొనియాడారు. సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల పథకం, లక్ పత్ దిది పథకం, భేటీ పడావో భేటీ బచావో డ్రోన్ ధిది పథకం, ముద్ర యోజన ద్వారా మహిళలకు రుణాలు ఇలా మహిళలకి ఎన్నో ప్రత్యేక పథకాలు కల్పించి ఆర్థికంగా మహిళలకి ఒక అన్నగా మోది గారు అండగా ఉంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఉపాధ్యాయులను, మహిళా లాయర్ నీ, సామాజిక కార్యకర్తలను, వైద్యురాలిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత ప్రధాన కార్యదర్శి హారిక పట్టణ అధ్యక్షురాలు బాలమని నాయకులు సుశీల హారిక లక్ష్మి యాదమ్మ స్వప్న రజిత ధనలక్ష్మి వరలక్ష్మి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా
# మహిళా పోలీసులకు సన్మానం

- మహిళా పోలీసుల సేవలు అద్భుతం
- సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్

**సూర్య ఎల్లారెడ్డి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలో మూడు పోలీస్ స్టేషన్‌లో గల మహిళా సిబ్బంది కి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ లు కలిసి మహిళా పోలీసుల సిబ్బంది ని శాలువాలతో సత్కరించారు. అనంతరం సి ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ మహిళా పోలీసుల సేవలు అద్భుతం. ఆనీ కితాబు ఇచ్చారు , పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు, పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అన్ని కేసుల్లో ధైర్యంగా డీల్ చేస్తున్నారని అభినందించారు.



ముఖ్యంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. అనంతరం మహిళ సిబ్బంది కేకు కోసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై, బొజ్జ మహేష్, నాగిరెడ్డి పెట్ ఎస్ ఐ మల్లారెడ్డి , లింగం పెట్ ఎస్ఐ వెంకట్ రావ్, ఏ ఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్ , పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డిని సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగం శంకరయ్య, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పోసానిపల్లి లింగం మరియు వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన మహేందర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి పనులకు అడ్డుపడితే చర్యలు తప్పవు

**- మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే**

**సూర్య రెంజల్**



మండలంలో ప్రభుత్వ అభివృద్ధి పనులకు అడ్డుపడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. శనివారం బోధన్ నియోజకవర్గంలో భాగంగా రెంజల్ మండలంలో పర్యటన చేస్తున్న సమయంలో మండల నాయకులతో, అధికారులతో మాట్లాడారు... ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి పనులకు ఎవరైనా అడ్డుపడినట్లయితే వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. మొరం తవ్వకం విషయంలో చెరువులలో నాలుగు ఫీట్లకు మించి తవ్వకాలను చేపట్టవద్దని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పనులను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయరెడ్డి, ధనుంజయ్, జావిద్, హాజీ ఖాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మహిళా రక్షణ లేక విద్యార్థినీల రక్షణకై కఠిన చట్టాలు అమలు కావాలి

**సూర్య ఇందూర్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుంటూ ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ Aisaగా నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా మహిళ నారీమణులను కొంద˜రిని ఆహ్వానించడం జరిగింది అందులో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసు పత్రి మాజీ సూపరిండెంట్ ని అదే విధంగా తమకు విద్యాబుద్ధులు బోధించిన టువంటి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వీరలక్ష్మి మేడం అదేవిధంగా సీతా దేవి మేడం ను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ను పిలవడం అదేవిధంగా మహి ళలకు రక్షణ కు సంబంధించి కరాటే శిక్షణ ఇస్తున్నటువంటి మాస్టర్ ని పిలవడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కమిటీ గర్ల్స్ అధ్యక్షురాలు మేఘన సహాయ కార్యదర్శి అప్పు ఉపాధ్యక్షురాలు వల్లి అదేవిధంగా కోశాధికారి ప్రవళిక ఇంకా కొంతమంది నాయకులు 70 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా తమ మహిళా దినోత్సవ కార్యక్రమం జరక్కోవడా నికి సహకరించిన మీడియా మిత్రులు అందరికీ మరి మరి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది